A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260

సంచిక :01 సంపుటి : 194 శనివారం 17 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

చంద్రబాబు నివాసానికి వైసీపీ నేతల క్యూ..

- జగన్ శిబిరంలో ఆందోళన..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 16:
ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి.
ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలకు, ప్రజావ్యతిరేక విధానాలకు విసిగి చంద్రబాబు చెంతకు చేరుకుంటున్నారు.
ఫలితంగా చంద్రబాబు ఇంటి వద్ద వైసీపీ నేతల క్యూ రోజురోజుకు పెరిగిపోతోంది.
జగన్ తీరును తీవ్రంగా వ్యతిరేకించిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిలు ఇప్పటికే తెలుగుదేశంలో చేరిన విషయం తెలిసిందే. పెలమనూరు ఎమ్మెల్యే పార్థసారథి తెలుగుదేశం గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. తాజాగా నర్సరావుపేట వైసీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. త్వరలో దేవరాయులు కూడా తెలుగుదేశం తీర్థం పుచ్చుకోనున్నారు. మరోవైసీపీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి కూడా తెలుగుదేశంవైపు చూస్తున్నట్లు రాజకీయవర్గాలలో ప్రచారం జరుగుతోంది. ఆయనతో పాటు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆదాల ప్రభాకరెడ్డిలు సైతం టీడీపీ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వీరు హైదరాబాద్ లో చంద్రబాబుతో భేటీ అయినట్లు ఏపీ రాజకీయాల్లో ప్రచారం జరుగుతున్నది. వీరితో పాటు వైసీపీలోని ద్వితీయ స్థాయి నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారు.
జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రజా సంక్షేమం మరిచి.. ప్రతిపక్ష పార్టీల నేతలపై కక్షసాధింపుకు చర్యలకు పాల్పడటానికే ప్రాధాన్యతనిస్తున్నారని పలువురు వైసీపీ నేతలు బాహాటంగానే తమ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
కేవలం బటన్ నొక్కి ఖాతాల్లో డబ్బులేస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని జగన్ పూర్తిగా విస్మరించారని, తద్వారా ఉపాధి కోసం యువత హైదరాబాద్, బెంగళూరు పోవాల్సి వస్తుందని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి. నరసరావుపేట నుంచి చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరేందుకు వైసీపీ సీనియర్ నేత అట్లా చిన్న వెంకటరెడ్డి వందకుపైగా కార్ల ర్యాలీతో చంద్రబాబు నివాసానికి వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుండటంతో ఆ పార్టీ నేతలు తెలుగుదేశం, జనసేన పార్టీలవైపు చూస్తున్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండటంతో వైసీపీ శిభిరంలో ఆందోళన వ్యక్తమవుతోంది. జగన్ నియంతృత్వ పోకడతో ఇప్పటికే తలలు పట్టుకుంటున్న వైసీపీ సీనియర్ నేతలు.. కీలక నేతలుసైతం పార్టీని వీడుతుండటంతో ఏం చేయాలో, ఈ వలసలను ఎలా నిరోధించాలో తెలియక తలలు పట్టుకుంటున్న పరిస్థితి. తాజా పరిణామాలను చూసి.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం ఎదురవ్వడం ఖాయమన్న భావనకు వైసీపీలోని సీనియర్ నేతలు ఇప్పటికే వచ్చేసినట్లు పార్టీ వర్గాలే చెబుతుతున్నాయి. మరోవైపు పలు సర్వేలుసైతం జగన్ కు అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని తేటతెల్లం చేశాయి. ఈసారి వైసీపీకి కనీసం 30 నుంచి 40 అసెంబ్లీ స్థానాలుకూడా వచ్చే పరిస్థితి లేదని పలు ప్రధాన సర్వేలు కుండబద్దలు కొట్టాయి. దీంతో అలర్ట్ అవుతున్న జగన్ మోహన్ రెడ్డి.. ప్రజల్లో వ్యతిరేకతను పోగొట్టుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. రాష్ట్ర విభజనకు సంబంధించి ఏదోఒక విషయాన్ని తెరపైకి తెచ్చి ఏపీ ప్రజలను రెచ్చగొట్టేందుకు ఆ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తుండటం జనంలో జగన్ పట్ల ఆగ్రహాన్ని మరింత పెంచేస్తోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.
మరోవైపు అంతర్గత సర్వేలు చేయించుకుంటున్న జగన్.. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు టికెట్ నిరాకరిస్తున్నారు. వారి స్థానంలో వేరే ప్రాంతాలకు, వేరే జిల్లాలకు చెందిన నేతలను బరిలోకి దింపుతున్నారు. దీంతో స్థానికంగా ఉన్న వైసీపీ శ్రేణులు జగన్ తీరుపై ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. మా నేతను కాదని, ఎక్కడో వేరే ప్రాంతాలు, జిల్లల నేతలను తీసుకొచ్చి ఇక్కడ నిలబెడితే మేం ఎలా ఓటేస్తామంటూ వైసీపీ అధిష్టానాన్ని పలువురు వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్న పరిస్థితి. దీంతో జగన్ వ్యూహం అట్టర్ ప్లాప్ కావడం ఖాయమని వైసీపీ సీనియర్ నేతలే ఆందోళన చెందుతున్నారు.
మొత్తానికి జగన్ తీరుతో వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమిని చవిచూడబోతుందని సర్వేల్లో తేటతెల్లం కావడంతోపాటు.. రాష్ట్ర ప్రజలు, వైసీపీ శ్రేణులుసైతం అభిప్రాయ పడుతున్నారు.

ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్.

-ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 16:
సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా రావొచ్చని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధి కారి ముకేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఆయన రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని అన్ని జిల్లాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధి కారులు, సిబ్బందికి ఎన్నికలలో పనిచేసే శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్లకు ముకేష్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు.

బర్డ్ ఫ్లూ పై.. ఏపీ రెడ్ అలర్ట్..!

2

శ్రీశైలం మల్లన్నకు బంగారు రథం బహుకరించిన వేమిరెడ్డి దంపతులు.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఫిబ్రవరి 16: శ్రీశైలం మల్లన్నకు బంగారు రథం బహుకరించనున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు. 11 కోట్ల వ్యయంతో 23.6 అడుగుల ఎత్తుతో స్వర్ణ రథాన్ని తయారు చేయించారు. ఫిబ్రవరి 16న సంప్రోక్షణ చేసిన అనంతరం రథశాల నుంచి నంది గుడి వరకు స్వర్ణ రథోత్సవం నిర్వహిస్తారు. మెరుమిట్లు గొలిపే ఈ రథంపై శ్రీభ్రమరాంబికాసమేత మల్లిఖార్జునుడు ఊరేగనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు కూడా పాల్గొననున్నారు. సంద్యాల జిల్లా లోక కల్యా ణార్థం శ్రీశైలం మహాక్షేత్రంలో ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు మహారుద్ర శతచండీ వేదస్వాహాకార పూర్వక మహాకుంభాభిషేకం వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగమశాస్త్రాను సారం జరిగే ఈ కార్యక్రమంలో విధిగా కలశాలను నెలకొల్పి, ఆయా కలశాలలో దేవతా శక్తిని నిక్షిప్తం చేసి జప పారాయణ, ధ్యాన, హోమాలు జరిపించనున్నారు. ఆ మంత్రపూరిత జలాలతో గర్భాలయ విమాన గాలి గోపురాలను, దేవతామూర్తులను అభిషేకించనున్నారు. ఈ



మహాకుంభాభిషేకాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబసమేత మల్లిఖార్జునస్వామికి విశేష పూజలు నిర్వహించనున్నారు ఆలయ అర్చకులు.

బిజెపి గొంతెమ్మ కోరికలకు.. టిడిపి కటీఫ్. !

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 16: బిజెపికి టిడిపి కటీఫ్ చెబుతుందా? అగ్ర నేతలు గొంతెమ్మ కోరికలు కోరారా? అందుకే చంద్రబాబు దూరం జరిగారా? ఏపీలో కొత్త కూటమికి ప్రయత్నాలు జరుగుతున్నాయా?అందుకే వామపక్ష నాయకులు, పవన్ తో కలిసి చంద్రబాబు వేదిక పంచుకున్నారా? బిజెపి హై కమాండ్ కు సంకేతాలు పంపారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఢిల్లీ సైలెంట్, చంద్రబాబు పావులు కదుపుతున్న తీరుతో ఇవన్నీ నిజమేనని తేలుతోంది.
చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బిజెపి అగ్ర నేతలతో సమావేశం అయ్యారు. పొత్తులపై కీలక చర్చలు జరిపారు. అటు బిజెపి నేతలు సైతం తమ ప్రతిపాదనలను చంద్రబాబు ముందు ఉంచారు. కానీ చంద్రబాబు వెనుతిరి గారు. ఇది జరిగి పది రోజులు అవుతున్నా చంద్రబాబు నోరు తెరవడం లేదు. అలాగని బిజెపి పెద్దలు మాట్లాడటం లేదు. దీంతో బిజెపి ప్రతిపాదనలకు చంద్రబాబు మొగ్గు చూపడం లేదని తేలుతోంది. టిడిపి ఇవ్వలేని సీట్లు, పవర్ షేరింగ్ విషయంలోనే చంద్రబాబు వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అటు బిజెపి హై కమాండ్ నుంచి సైతం పొత్తులపై ఎటువంటి ప్రకటన రాకపోవడం విశేషం.
నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో పవన్ తో పాటు వామపక్ష నేతలతో చంద్రబాబు పాల్గొన్నారు. ఓ జర్నలిస్టు రాసిన విధ్వంసం అనే పుస్తకావిష్కరణకు హాజరయ్యారు. అయితే ఇప్పటికే బీజేపీతో పొత్తుల చర్చలు జరిపిన నేపథ్యంలో ఈ నాయకులంతా ఒకే వేదిక పైకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో కొత్త సమీకరణలకు ఈ కార్యక్రమం మార్గం చూపింది. బిజెపి ఆచరణ సాధ్యం కాని అంశాలను ప్రస్తావించడం వల్లే.. పొత్తులో సింహభాగం ప్రయోజనాలు కోరుకున్నందు వల్లే చంద్రబాబు వెనక్కి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఎక్కడా టిడిపి అధినేత బయటపడటం లేదు. గుంభనంగా వ్యవహరిస్తున్నారు.
ఈనెల 17, 18 తేదీల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 11,500 మంది ప్రతినిధులకు ఆహ్వానం అందించారు. ఈ సమావేశాల వేదికగా ప్రధాని మోదీ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. అంటే ఈ రెండు రోజులపాటు పొత్తుల నిర్ణయాలు వచ్చే అవకాశం లేదు. అయితే చంద్రబాబు బిజెపి అగ్ర నేతలను కలిసి దాదాపు పది రోజులు దాటుతోంది. అయినా సరే బిజెపి నుంచి ఉలుకూ పలుకూ లేదు. బిజెపి నేతలు చెప్పాల్సింది చెప్పారని.. ఇక నిర్ణయం తీసుకోవాల్సిందే చంద్రబాబేనని తెలుస్తోంది. అందుకే వామపక్షాల నేతలతో కలిసి కూటమి కట్టాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు ఒక ప్రచారం జరుగుతోంది. కీలకమైన పొత్తుల సమయంలో వామపక్ష నేతలతో కలిసి వేదిక పంచుకోవడం బిజెపికి సంకేతం పంపించేందుకేనని విశ్లేషణలు వస్తున్నాయి. బిజెపి ఏదైనా నిర్ణయం ప్రకటించాలంటే మరో రెండు రోజుల తరువాతేనని ఆ పార్టీ రాష్ట్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ లెక్కన జాతీయ కార్యవర్గ సమావేశాల తర్వాత బిజెపి ఒక స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.



బర్డ్ ఫ్లూ పై.. ఏపీ రెడ్ అలర్ట్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 16:

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కలెక్టర్‌ల ద్వారా ఆయా జిల్లాల్లో కమిటీలు వేశారు. కమిటీల్లో హెల్త్, ఫారెస్ట్, పశు సంవర్ధక శాఖ, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, రవాణాశాఖ అధికారులు ఉన్నారు.జిల్లాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రవాణా శాఖ అధికారులు తగు చర్యలు తీసుకునే పనిలో ఉన్నారు.

పౌల్ట్రీ యజమానులకు అవగాహనపౌల్ట్రీ యజమానులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. ర్యాపిడ్ రెస్పాన్స్ టీములు ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తేటగొట్ల, కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామాల్లో బ్రాయిలర్ కోళ్ల ఫారాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ (ఎన్ఐహెచ్ఎస్ఎడి) భోపాల్‌కు వారు బర్డ్‌ఫ్లూను నిర్ధారించడంతో ప్రతి ఒక్కరూ కదిలారు. ఈ విషయాన్ని ముందుగా 'ది ఫెడరల్' వెలుగులోకి తెచ్చింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ ఇప్పటికే ఒకసారి అధికారులతో సమీక్ష నిర్వహించారు.సంబంధిత శాఖల అధికారులు బర్డ్‌ఫ్లూ వచ్చిన ప్రాంతాలను సందర్శించి పది కిలోమీటర్ల దూరంలో కోళ్ల ఫారాలు పరిశీలించారు. చికెన్ విక్రయాలు ఆపివేశారు. దుకాణాలు ఎక్కడికక్కడ మూయించారు. శానిటేషన్ చర్యలు చేపట్టారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు ముందుగా బార్డర్ జిల్లాలైన ప్రకాశం, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాలను అలర్ట్ చే శారు. ఒక చదరపు కిలో మీటరు పరిధిలో వెయ్యి కోళ్లు ఉంటే ఆ జిల్లాలను 'ఎ' కేటగిరీ జిల్లాలుగా ప్రభుత్వం గుర్తించింది. ఏపీలో ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. విదేశీ పక్షులు వచ్చే సరస్సుల వద్ద అలర్ట్‌విదేశీ పక్షులు వచ్చే సరస్సులు ఉన్న జిల్లాలను అలర్ట్ చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కడప, శ్రీకాకుళం, కర్నూలు, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో విదేశీ పక్షులు వస్తుంటాయి. అక్కడ ఆ పక్షుల నుంచి శాంపుల్స్ కలెక్ట్ చేసి పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. పక్షుల నుంచి మనుషులకు..బర్డ్‌ఫ్లూ భయంకరమైన అంటువ్యాధి. పక్షుల నుంచి మనుషులకు కూడా ఈ వ్యాధి సోకుతుంది. గాలిద్వారా వ్యాధి వస్తుందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. గతంలో దేశంలోని రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ వ్యాధి సోకి లక్షల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడ్డాయి. దేశంలో 2019లో వచ్చిన కరోనా వ్యాధికి దీనికి పెద్ద తేడా ఉండదని, పశువుల్లో వచ్చే కరోనా వ్యాధిగా భావించాలని పశువైద్యులు చెబుతున్నారు. 2021లో ఈ వ్యాధిపట్ల అందరూ అలర్ట్‌గా ఉండాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నిజానికి కరోనాలో పక్షులు కూడా చాలా వరకు చనిపోయాయని, అయితే ఆ విషయాన్ని పెద్దగా అధికారులు కానీ, సాధారణ ప్రజలు కానీ పట్టించుకోలేదని పశువైద్యాధికారులు చెబుతున్నారు. సరిహద్దు జిల్లాల్లో ఆగిన కోళ్ల రవాణాసరిహద్దు జిల్లాల నుంచి కోళ్లను నెల్లూరు జిల్లాకు కానీ, నెల్లూరు జిల్లా నుంచి సరిహద్దు జిల్లాలకు కానీ రవాణా జరగకుండా ఆపివేసే చర్యలు చేపట్టారు. సరిహద్దు జిల్లాల్లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. బర్డ్‌ఫ్లూ వచ్చిన ఫారాలకు పది కిలోమీటర్ల పరిధిలో సర్వైలెన్స్ ఏర్పాటు చేస్తున్నారు. వ్యాధి వచ్చిన కోళ్ల ఫారాలకు పిది కిలోమీటరు దూరంలో అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టారు. గాలి ద్వారా కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది. ఎక్కడికక్కడ కోళ్ల తరలింపుపై బ్యాన్ పెట్టారు. చికెన్, ఎగ్స్ మార్కెట్లు మూసివేయించారు.

పామూరు మండలంలో నారాయణ యాదవ్ కు ఘన స్వాగతం పలికిన ఏపీ డీఆర్ఎఫ్ వ్యవస్థాపకఅధ్యక్షులు గుంట గాని పేతురు

బడుగు బలహీన వర్గాలకు పెద్ద పిటా జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావాలి -వైసీపీ ఇన్చార్జి దద్దాల

వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కి సంఘం సంపూర్ణ మద్దతు- ఏపీ డీఆర్ఎఫ్ వ్యవస్థాపకఅధ్యక్షులు గుంట గాని పేతురు

కనిగిరి ఫిబ్రవరి 16

కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జిగా నూతనంగా కనిగిరి స్థానికుడు యువకుడు విద్యావంతుడైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కు వైసిపి అధిష్టానం గుర్తించి అవకాశం కల్పించడం శుభ పరిణామమని ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు అన్నారు పామూరు మండలంలోని కార్యాలయంలో వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగని పేతురు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సంక్షేమం అందిస్తూ ముందుకు సాగుతుందని యువకుడు ఉత్సాహవంతుడైన స్థానిక నేత దద్దాల నారాయణ యాదవ్ కు అవకాశం కల్పించడం మంచి పరిణామమని అన్నారు అలానే ఆయనకు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు నియోజకవర్గంలోని 6 మండలాలలో సంఘం నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వారి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు అనంతరం ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ నిరంతరం నా ఎస్సీ నా ఎస్టి నా బీసీ నా మైనారిటీ అంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సమావేశంలో ప్రతి సందర్భంలో సంబోధిస్తారని అన్నారు అలాంటి బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిగా తనకు అవకాశం ఇచ్చినందుకు జగనన్నకు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని వాసనకు ధన్యవాదాలు తెలిపారు అలానే తాను గెలిచేందుకు ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరుడు కృషి చేయాలని కోరారు అలానే ఏపీ డిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు స్థానిక సమస్య లు కొన్ని తీసుకొచ్చారని వాటిని త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల నుండి సామాన్య వ్యక్తికి అవకాశం రావడం జరిగిందని ప్రతి ఒక్కరం ఆయనకు వెన్నుదన్నుగా నిలిచి ఆయన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పామూరు సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, సత్యం రెడ్డి, అంబటి కొండారెడ్డి, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం,రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్అధ్యక్షులు బాద్దిపూడి మార్కు మార్కుజిల్లా యూత్ అధ్యక్షులు జగన్నాథం మల్లికార్జునడివిజనల్ అధ్యక్షులు కోమూరి ఇజ్రాయిల్ జిల్లా అధ్యక్షులు సూరిపోగు మాల్యాద్రి. పామూరు మండల అధ్యక్షురాలు జక్కుల వెంకటలక్ష్మిమరియు పాలేటి ప్రవీణ్ కుమార్ లతీఫ్ సాయిజగదాభిఅనిల్ మోహన్ కే బాలుధన్రాజు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

రైతులు, కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

-నరేంద్ర మోదీ వైఖరిపై రైతు, కార్మిక నేతల ఆగ్రహం -అన్నదాతలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్

-కనిగిరిలో గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

కనిగిరి ఫిబ్రవరి 16

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు,కార్మికులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయని, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరసన తెలపటానికి ఢిల్లీకి తరలివస్తున్న రైతులపై సాయుధ దళాలతో దాడులు చేయించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అన్నారు. శుక్రవారం వామపక్షాల కార్మిక, రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కనిగిరిలో పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతంగా సాగింది. ఏఐకేఎస్,ఎఐటియుసి,బికేయంయు, సిఐటియు, సిపిఐ, సిపిఎం, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో రైతు , కార్మికులు వందల సంఖ్యలో పాల్గొని భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి వైయస్సార్ రోడ్, ఎమ్మెస్సార్ రోడ్ నుంచి పామూరు బస్టాండ్ చర్చి కూడలిలో మానవహారంతో పాటు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కె. వీరారెడ్డి, సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ రైతులు సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసుకుంటే మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన ఆ చట్టాలను అమలు చేయటం దుర్మార్గమన్నారు.రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని.. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేస్తామని ఎన్నికల్లో మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రైతులపై దాడులు

చేయటం అమానుషమన్నారు. ఉద్యమాన్ని నిర్బంధాలతో ఆపాలని ఆలోచన విరమించి రైతు డిమాండ్లను అమలు చేయాలన్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు వేతనం రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు రుణ విమోచన చట్టం, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని లేకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కి తగిన గుణపాఠం చెప్పి మోడీకి గద్దె దించుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు మాట్లాడుతూ ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలన్నారు. విశాఖకు ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి విభజన చట్టం హామీలను అమలు చేయకుండా ద్రోహం చేసిన బిజెపి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు పాలూరి రమణారెడ్డి కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బికేయంయు జిల్లా కార్యదర్శి జిపి రామారావు, ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, కాసిం పీరా, ఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, జి సురేష్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సుబ్బారావు, మీరావలి, రాము, ఖాదర్ బాషా, బషీరా, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కోటయ్య, అశోక్, నాసర్, కిరణ్, ఖాదర్ వలీ, రైతు కార్మిక సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సిపిఐ, సిపిఎం పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

నంద్యాలలో గ్రామీణ భారత్ బంద్ విజయవంతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:

నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు కార్మికులతో రైతులతో వ్యవసాయ కూలీలతో ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షతన గాంధీ చౌక్ సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబావుద్దిన్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలకృష్ణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాగశేషులు తిరుపాలు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాల మద్దయ్య గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి సహాయ కార్యదర్శి హరినాథ్ జిలాన్ భాష మహానంది మండల సిపిఐ నాయకులు సామేలు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ.కార్మిక.ప్రజా.వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయడం జరుగుతుంది కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని.గ్రామీణ ఉపాధి పనులు చేసే కార్మికులకు సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని.ఇలా అనేక సమస్యలపై ఈరోజు నిర్వహించిన సమ్మె కేంద్ర ప్రభుత్వం మెడలు ఉంచే విధంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా.కార్మిక .రైతు .సమస్యలు పరిష్కరించాలని లేనియెడల వచ్చే ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వానికి రైతులు.కార్మికులు.ప్రజలు.తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

విద్యార్థులు విద్యతోనే అభివృద్ధి చెందాలి

-సర్పంచ్ సజ్జల పద్మావతమ్మ.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 16:

పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో అభివృద్ధి చెందాలంటే విద్యనే ప్రధాన కారణమని గగ్గటూరు గ్రామ సర్పంచ్ సద్దల పద్మావతమ్మ తెలిపారు. శుక్రవారం హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ సద్దాల పద్మావతమ్మ దంపతుల కుమారుడు సద్దల అనీష్ లక్ష్మిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్లు, బలపాలు, పంపిణీ చేశారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు భోజన సదుపాయం కోసం స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు . కార్యక్రమంలో మండల విద్యాధికారులు కోటయ్య ,సుబ్రహ్మణ్యం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ పై ఏపిహైకోర్టులో వ్యాజ్యం దాఖలు.

ఆంధ్రప్రగతి అమరావతి ఫిబ్రవరి 16:

ఎస్ జి టి టీచర్ పోస్టులకు బిఈడి అభ్యర్థులను కూడా అనుమతించడ%శీ% సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమన్న పిటిషనర్ బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన పది లక్షల మంది డిఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న పిటిషనర్‌దేశ అత్యున్నత న్యాయస్థానం మరియు ఎన్సిటిఈ నిబంధనలుకు పూర్తిగా వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఖాలీల ప్రక్రియ చేపట్టిందన్న పిటిషనర్‌తప్పులతడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది జీవితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందన్న పిటిషనర్‌ప్రకాశం జిల్లా కు చెందిన బొల్లా సురేష్ పిటిషన్ దాఖలుపిటిషనర్ పై అత్యవసర విచారణ చేపట్టాలి అంటూ హై కోర్టు రిజిస్టార్ ని కోరనున్న పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ఈ పిటిషన్ పై నేడు వాదనలు జరిగే అవకాశంకేవలం రోజుల వ్యవధిలో పరీక్షలకు సన్నద్ధం కావాలి అంటూ రాజకీయ ప్రయోజనాలతో ఈ నోటిఫికేషన్ విడుదల చేశారన్న పిటిషనర్.

గవర్నమెంట్ హై స్కూల్ ఫేర్వెల్ పార్టీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా వైసిపి ఇన్చార్జి దద్దాల

కనిగిరి ఫిబ్రవరి 16

పామూరు పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను డీఎస్సీ రాశానని అందులో హాఫ్ మార్క్ తేడాతో తాను టీచర్ కాలేకపోయానని తెలిపారు అప్పటినుండి వ్యాపారంలో తాను సంపాదించిన రూపాయలు 25 పైసలు ప్రజలకే ఖర్చు పెడుతున్నానని పేద పిల్లల విద్య కోసం సాయం చేస్తున్నానని అన్నారు పిల్లలందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ భాష, అంబటి కొండారెడ్డి, అంచూరు సత్యం రెడ్డి ,కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి అనంతరెడ్డి వైసీపీ నాయకులు వెంకటరత్నం మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి మూలె గోపాల్ రెడ్డి, పామూరు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యకర సమాజ ఉన్నతికి జర్నలిస్టులు నిరంతరం శ్రమించాలి.

- ప్రముఖ సంపాదకులు దివంగత నార్ల కుమార్తె కొల్లి శారద.

ఆంధ్ర ప్రగతి గుంటూరు ఫిబ్రవరి 16 :

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభానికి ఆద్యులైన జర్నలిస్టులు ప్రస్తుత పరిస్థితిలో ఆరోగ్యకర సమాజ ఉన్నతికి పెద్దల స్ఫూర్తి, నిరంతర శిక్షణలతో శ్రమించాలని దివంగత ప్రముఖ సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు కుమార్తె, గుంటూరు నగరపాలక సంస్థ తొలి మహిళా చైర్పర్సన్, ఉడా తొలి మహిళా చైర్పర్సన్ కొల్లి శారద పిలుపునిచ్చారు. దివంగత నార్ల 39వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర ప్రెస్ అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు, ఏపీయూడబ్ల్యూజే నాయకుడు నిమ్మరాజు చలపతిరావు వారి నివాస గృహంలో నార్ల చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవాచారి ప్రెస్ అకాడమీ నేతృత్వంలో ఇటీవల వెలువడిన ప్రముఖ సంపాదకుల జీవిత చరిత్రలతో కూడిన గ్రంథాన్ని శారదకు అందజేసి శాలువాతో సత్కరించారు. అకాడమీ పూర్వ చైర్మన్ కొమ్మినేని శేషగిరిరావు,

కార్యదర్శి మామిడి బాలగంగాధర తిలక్ నేతృత్వంలో సీనియర్ జర్నలిస్టు మాశర్మ సంపాదకత్వంలో ఎస్ ఎస్ జీవన్ సహచర్యంలో వెలువడిన ఈ గ్రంథం లో వివేకవర్ధిని పత్రికా వ్యవస్థాపకులు, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం నుంచి బహుళ ప్రాచుర్యం పొందిన సంపాదకులు నీలంరాజు మానికొండ, గాడిచర్ల, పొత్తూరి, కూచిమంచి, గోరా, పండితారాధ్యుల నుంచి చివరగా విశాలాంధ్ర సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి వరకు మొత్తం 22 మంది సంపాదకుల జీవిత విశేషాలు ఉన్నాయి. రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ తొలిసారిగా ఇటీవల పత్రికా రంగంలో లబ్ద ప్రతిష్టలైన 30 మంది జర్నలిస్టులకు తెలుగు భాష సేవారత్న పురస్కారాలతో సత్కరిస్తూ ఈ గ్రంథాన్ని కూడా బహుకరించారు. సీనియర్ జర్నలిస్టు కే శ్రీనివాసరెడ్డి దశాబ్ద కాల కృషితో 1996లో ఆవిర్భవించిన ప్రెస్ అకాడమీ గడచిన 28 ఏళ్లుగా చేస్తున్న కృషిని, అలాగే తాజాగా ప్రభుత్వ సలహాదారు దేవులపల్లి అమర్, సజ్జల రామకృష్ణారెడ్డి కృషితో అకాడమీకి పెద్దలు రాఘవాచారి నామకరణం జరిగిన తీరును ఈ సందర్భంగా నిమ్మరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ కమిటీ ఈసీ మెంబర్ బి పరశ్యామ్ ఉన్నారు.

మహానంది క్షేత్రంలో వైభవంగా రథసప్తమి వేడుక.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 16:

మహానంది క్షేత్రంలో వైభవంగా రథసప్తమి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేదమంత్రోచరణలు మంగళ వాయిద్యాల మధ్య రథసప్తమి వేడుకలు నిర్వహించారు. క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం ముందు బాగాన ఉన్న రథశాల యందు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి రథాన్ని మంగళ వాయిద్యాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య రథాన్ని రథశాల నుండి ఆలయ అధికారులు భక్తులు ముందుకు లాగారు. ఈ కార్యక్రమం తో మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కు అంకురార్పణగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నాగేశ్వర శర్మ శాంతారామ్ బట్ ఏ ఈ ఓ మధు సూపరిండెంట్ వెంకటేశ్వర్లు క్షేత్రంలో జరిగే నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి నిరంతరంగా కూరగాయలు అందజేసే దాత మార్కెట్ ప్రసాద్ మాజీ పాలకమండలి సభ్యుడు గంగిశెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సూర్యోపాసనతో సర్వశక్తిమంతులమవుదాం.

-క్రెడో పాఠశాలలో ఘనంగా రథ సప్తమి వేడుకలు.
-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

ఆంధ్ర ప్రగతి తాండ్రపాడు ఫిబ్రవరి 16:

ప్రతి రోజూ సూర్యోపాసన, సూర్య నమస్కారముల వలన విద్యార్థులలో తేజస్సు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగడంతో పాటు మానసిక శారీరక రుగ్మతల నుండి విముక్తి కలుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. రథసప్తమి సందర్భంగా కర్నూలు శివారులోని క్రెడో పాఠశాలలో జరిగిన రథసప్తమి వేడుకల సందర్భంగా విద్యార్థులచే ఆదిత్య హృదయం పారాయణం, సూర్య నమస్కారములు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి లలితా పీఠం పీఠాధిపతులు శ్రీ గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మన సంస్కృతి సాంప్రదాయాలను బాల్యం నుండే నేర్పించాలని అభిలశించారు, విశ్రాంత జిల్లా వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతూ సూర్యునిపై అనేక పరిశోధనలు నేటికీ జరుగుతున్నాయని, సైన్సుకు అందని అనేక విషయాలను మన ఋషులు వేల సంవత్సరాల క్రితమే సూర్యుని ఉపాసించి పొందారని తెలిపారు. వివేకానంద కేంద్ర యోగా మాష్టరు అనంత అనిల్ కుమార్ విద్యార్థులచే వివిధ యోగాసనాలు చేయించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి

కార్యక్రమం చేయండం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ శ్రావ్యాకార్తిక్ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమానంతరం విద్యార్థులందరికీ ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

దళితులకు అండ సిపిఐ జెండా.

-రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి నంద్యాల

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:

నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు చేతుల మీదుగా దళిత హక్కుల పోరాట సమితి డైరీ ఆవిష్కరణఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు కె ప్రసాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ చెన్నయ్య కే ప్రభాకర్ ఆళ్లగడ్డ సిపిఐ కార్యదర్శి భాస్కర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏ సుబ్బరాయుడు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు డిహెచ్పిఎస్ నాయకులు సుభాష్ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ డైరీలను సిపిఐ కార్యాలయంలో విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని అన్నారు దళితులు ఇప్పటికీ కొన్ని గ్రామాలలో నిర్లక్ష్యానికి గురికావడం జరుగుతుందని అన్నాడు అధికారపక్షం కానీ ప్రతిపక్షం కానీ ఎన్నికలకు వారి ఓట్లు దండు కోవడం తప్ప వారి సంక్షేమం కొరకు ఏమాత్రం పట్టించుకోవడం లేదు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో దశాబ్దాల కాలం నుండి దళితుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుంది నేటికీ దళితులకు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా ముందుగా సిపిఐ స్పందిస్తుందని అన్నారు.

బండి ఆత్మకూరు మండలంలో వైసిపికి మరో భారీ షాక్..!

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఫిబ్రవరి 16:

అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 50 కుటుంబాలు,చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన తెల్లపూరి నారాయణ (మాజీ ఎంపిటిసి), పసుపుల మహేష్, గుండు వెంకటేశ్వర్లు, తెల్లపూరి ఈశ్వరయ్య (మాజీ సర్పంచ్), లక్ష్మన్న, శివ శంకర్, శివయ్య, రాజు, దాసరి మౌళా (గృహసారధి), శివ కృష్ణా లతో పాటు 50 కుటుంబాలు చేరిక, శుక్రవారం వేల్పనూరు లో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో చేరిక,టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా,

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేసిన శ్రేణులు.



నేటి నుంచి పలు రైళ్లు రద్దు

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 16:

గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో దొనకొండ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రైల్వే డబ్లింగ్ లైను పనుల కారణంగా ఈనెల 17వ తేదీ నుంచి తాత్కాలికంగా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 17329 నెంబర్ హుబ్లీ-విజయ వాడ రైలు ఈనెల 17 నుంచి 28వ తేదీ వరకు, 17330 నెంబరు గల విజయవాడ - హుబ్లీ రైలు ఈనెల 18 నుంచి 29 వరకు, 17253 నెంబరు గల గుంటూరు - సి కింద్రా బాద్ రైలు ఈనెల 18 నుంచి 29 వరకు, 17254 నెంబరు గల సికింద్రాబాద్ - గుంటూరు రైలు ఈనెల 18 నుంచి 29 వరకు, 17261 నెంబరు గల గుంటూరు -తిరుపతి రైలు ఈనెల 17 నుంచి 28 వరకు, 17262 నెంబరు గల తిరుపతి - గుంటూరు రైలు ఈనెల 18 నుంచి 29 వరకు, 17251 నెంబరుగల గుంటూరు - కాచిగూడ రైలు ఈనెల 17 నుంచి 28 వరకు, 17252 నెంబరు గల కాచిగూడ - గుంటూరు రైలు ఈనెల 18 నుంచి 29 వరకు 17228 నెంబరు గల గుంటూరు - డోన్రైలు మార్చి 31 వరకు, 17227 నెంబరు గల డోన్ - గుంటూరు రైలు ఏప్రిల్ 1వ తేదీ వరకు తాత్కాలికంగా రద్దు చేసినట్లు రైల్వే అధికా రులు వారి ప్రకటనలో తెలిపారు. రైలు ప్రయాణికులు ఈ అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

దేశవ్యాప్త సమ్మె (బంద్) జయప్రదం చేయడం జరిగింది.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 16:

రైతు సంఘాల సంయుక్త సమితి, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా(సిఐటియు. ఎస్ఎఫ్ఐ. సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం.నంద్యాల కర్నూలు రోడ్డుపై రాస్తారోకో చేయడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్ సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు. శివకృష్ణ యాదవ్ మాట్లాడుతూ

డిమాండ్స్:

- డ్రైవర్లను జైలుపాలు చేసే హిట్%ఎ%రన్ సెక్షన్ 106-(1)(2) రద్దు చేయాలి.
-అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలి.
-కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలి.
-2021లో విడుదల చేసిన 5 కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలి.
-ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ప్రైవేటుపరం చేయడం ఆపాలి.

ఈ దేశ వ్యాప్త సమ్మె బందులో పాల్గొన్నవారు విద్యార్థి సంఘం ప్రతాప్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వెంకటాద్రి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగ రాజు చంద్ర. వెంకటరమణ బాలకృష్ణ హమాలి యూనియన్ నాయకులు సుదర్శన్. రైతు సంఘం నాయకులు ప్రసాద్ .ఆటో కార్మికులు . హమాలి కార్మికులు, రైతులు, సమాజ్వాది పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాజేష్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు హనుమంతు కుమార్ తదితరులు ఈ బంధు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

కిసాన్ మార్చా ఆధ్వర్యంలో ర్యాలీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:

నంద్యాల జిల్లాకేంద్రంలో దేశవ్యాప్తంగా కిసాన్ మోర్చా సంయుక్త పిలుపులో భాగంగానంద్యాల పట్టణంలో శ్రీనివాస్ సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు ఏఐటియుసి ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించిధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏ టియు సి నాయకులుసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ఏఐటీయూసీజిల్లా నాయకులుప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న పి వెంకటేశ్వర్లుమాట్లాడుతూ

రైతు ఉద్యమం పై మోడి ప్రభుత్వ దమనకాండనిర్వహిస్తుందని పార్లమెంట్ సాక్షిగా మూడు వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి హామీని నెరవేర్చకపోవడం రైతు కార్మికులను మోసం చేసిందన్నారుసుప్రీం కోర్టుతీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలనిరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనిరైతులకు కౌలు రైతులకు మూడు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలనిరైతుల మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలని మనుషుల కడుపు నింపే మట్టిమనుషులైన రైతులు ఆరు గాలం కష్టపడి మనుషుల నోట్లోకి కాసిన్ని మెతుకులు పంపే రైతన్నల పైనీటి ఫిరంగిలతో పోలీసు బలగాలతో ఢిల్లీ నగరంలో మోహరించిరైతుల పైన బస్వ వాయువులనోఉపయోగించిన రైతులు తిరగబడి ఈ చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాడుతామని మోడీ ప్రభుత్వానికి సవాల్ గా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు మున్సిపల్ ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:
ఈనెల 18వ తేది అనంతపురం జిల్లాలో నిర్వహించనున్న సిద్ధం బహిరంగ సభను వైఎస్సార్సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు విజయవంతం చేయాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రథమనంధీశ్వరస్వామి దేవస్థానం ఆవరణంలోని డా. వైఎస్సార్ కళ్యాణ మండపంలో సిద్ధం సన్నద్ధ సభ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జగనన్న పరిపాలనలో చేపట్టిన అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేసేందుకు ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లాలని కోరారు. ఎన్నికలు రానున్న నేపథ్యంలో మంచి చేసిన జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని అందుకు ప్రతి ఒక్కరు ఒక యుద్ధ సైనికుడిగా పోరాటం చేయాలని యుద్ధం చేయాలని అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీశ్రేణులు కలిసి పనిచేయాలని కోరారు. ఇటీవల జరిగిన దెంతులూరు సిద్ధం సభలో 5లక్షలపైగా పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు హాజరై దిగ్విజయం చేశారన్నారు. అయితే మన రాయలసీమలోని అనంతపురంలో ఈనెల 18వ తేది నిర్విహించనున్న సిద్ధం సభలో లక్షలాధిగా తరలిరావాలని కోరారు. నేను సిద్ధంగా ఉన్నాను మీరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 175సీట్లకు 175సీట్లు గెలవడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఒక్క జగన్మోహన్రెడ్డిని ఢీ కొట్టేందుకు కలిసివస్తున్న పార్టీలకు అందరు ఎదురుదెబ్బ కొట్టాలన్నారు. అనంతపురంలో జరగనున్న మహాసభ నభూతో నభవిషత్ అన్నరీతిలో విజయవంతం చేయాలని కోరారు. జగనన్నకు మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిస ,మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి ,రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్ ,సునీత అమృత రాజ్, శశికళ రెడ్డి, సుబ్బరాయుడు, రెండు నిమిషాలు సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు టిన్జ్ రమణ, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు మండలం ఎంపీపీ ఆర్థర్ సైమన్,లీగల్ షెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి,సెంట్రల్ రైల్వే మెంబర్ కుమ్మరి రాముడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ శవాలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి దేశం సుధాకర్ రెడ్డి బసవేశ్వర రెడ్డి నంద్యాల నియోజకవర్గ జేసిఎస్ కన్వీనర్లు మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు ఇన్చార్జులు వైసిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు..పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ కమీషన్ మెంబర్ పదవికి సిద్ధం శివరాం వన్నెతీసుకురావాలని కోరిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మెంబర్ పదవికి సిద్ధం శివరాం వన్నెతీసుకురావాలని నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధం శివరాంను ఏపీపీఎస్సీ మెంబర్గా ఎంపిక చేయడం జరిగింది. ఈ మేరకు స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ నందు సిద్ధం శివరాంకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరగింది. కార్యక్రమానికి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.రవికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వైఎస్సార్సీపీ నాయకులు, బలిజ సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాలలోని ప్రముఖులు, అభిమానులు, బందుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు హాజరై సిద్ధం శివరాంను ఘనంగా సన్మానించారు. ముందుగా సన్మానగ్రహీత శివరాంను, ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డిని వేదపండితులు సన్మానించి ఆశీర్వచనం అందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల నియోజకవర్గం నుండి ఏపీపీఎస్సీ కమిషన్ సభ్యునిగా సిద్ధం శివరాం ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ముఖ్యమంత్రి అందించిన ఈ అత్యున్నత పదవికి వన్నెతీసుకురావాలని కోరారు. ఇదే నంద్యాల నుండి గతంలో డా. నౌమాన్ ఒకసారి సభ్యుడిగా, అనంతరం చైర్మన్ గా పదవీబాధ్యతలను చేపట్టారని, నేడు మరోసారి నంద్యాలకు సిద్ధం శివరాంకు అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. గత 3సంవత్సరాలలో నంద్యాల జిల్లాగా, మెడికల్ కళాశాల, ఐటీఐ కళాశాల, జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ కళాశాలలు, పట్టణ అభివృద్ధి, నియోజకవర్గంలో అనేక అభివృ ద్ధి కార్యక్రమాలను చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో అందరి ఆశీర్వాదం, ఆధరాభిమానాలు అందించాలని సీఎంగా జగన్మోహన్రెడ్డి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఎంపీ మాట్లాడుతూ... సిద్ధం శివరాంకు ఏపీపీఎస్సీ మెంబెర్గా అవకాశం రావడానికి మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి చేసిన కృషి అభినందనీయం అన్నారు. నిరుద్యోగుల సమస్యలను తీర్చేందుకు సిద్ధం శివారం కృషిచేయాలని పదవికి వన్నెతీసుకురావాలని కోరారు. ప్రత్యేకంగా మాటతప్పని మడమతిప్పని సీఎం జగను ధన్యవాదాలు తెలిపారు.
ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ...వివాధరహితుడు, అకుంటిత ధీక్షాపరుడు, మంచి వ్యక్తిగా ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన సిద్ధం శివారం ఏపీపీఎస్సీ సభ్యునిగా ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. బాధ్యతాయుతమైన పదవికి వన్నెతీసుకురావాలని కోరారు. శిల్పాకుటుంబాన్ని నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందని చెప్పెందుకు తాను, సిద్ధం శివారం ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ విజయశేఖర్రెడ్డి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపీపీ సైమన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపారాముడు, రాష్ట్ర కాపు జేఏసీ ప్రతినిధి బాలీశ్వరయ్య, కాపు సంఘం నాయకులు వర్ధంశెట్టి రాజారాం, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఆర్వీ సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగన్న, మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణరెడ్డి, డా. రాకేష్ రెడ్డి, నెరవాటి సత్యనారాయణ, కాపు సంఘం నాయకులు జగన్ ప్రసాద్, చిమ్మారవి, శాంతిరాంప్రసాద్, రామసుబ్బారెడ్డి, రాజశేఖర్, రాజగోపాల్, మద్దులు, కైలాస్నాథ్, సోమశేఖర్రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి , శ్రీరాములు, కృష్ణమోహన్, మల్లికార్జున, దండె బొజ్జయ్య, బింగుమళ్ల శ్యాం, ఖండే శ్యాంసుందర్, రామచంద్రుడు, సుధాకర్, పూల శ్రీను, పార్థసారధి, విజయభాస్కర్, రమణ, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, శంకరయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు

మనిషి మూత్రంతో విద్యుత్ తయారీ .. ఐఐటీ పరిశోధకుల అద్భుత సృష్టి

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 16:
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలక్కాడ్ పరిశోధకులు మానవ మూత్రం నుంచి విద్యుత్, జీవ ఎరువును ఉత్పత్తి చేసే కొత్త పద్ధతిని కనుగొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోన్న ఇంధన డిమాండ్కు అనుగుణంగా ఐఐటీ బృందం ఈ సరికొత్త ఆవిష్కరణ చేసింది.
ఇందులో భాగంగా ఎలక్ట్రోకెమికల్ రిసోర్స్ రికవరీ రియాక్టర్ను (ఈఆర్ఆర్ఆర్) రూపొందించారు.
ఇది విద్యుత్ తో పాటు బయో ఫెర్టిలైజర్ను ఉత్పత్తి చేస్తుంది
విద్యుత్, బయోఫెర్టిలైజర్లను ఏకకాలంలో ఉత్పత్తి చేసే ఎలక్ట్రోకెమికల్ ప్రతిచర్యలను ప్రేరేపిస్తూ ఈఆర్ఆర్ఆర్లోకి మూత్రాన్ని పంపిస్తారు. ఫలితంగా విద్యుత్తో పాటు, బయో ఫెర్టిలైజర్ తయారవుతుంది. ఇందులో మొక్కలకు అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇది వ్యవసాయానికి ఉపయోపపడుతుందని పరిశోధకలు చెబుతున్నారు. ఈఆర్ఆర్ఆర్లో ఆనోడ్గా మెగ్నీషియం, క్యాథోడ్గా గాలిలోని కార్బన్ పనిచేస్తాయి. ఈ సమీకృత సాంకేతికత.. మూత్రంలోని అయానిక్ శక్తిని ఉపయోగించుకొని ఎలక్ట్రోకెమికల్ చర్యలను ప్రేరేపిస్తుంది. దానివల్ల విద్యుత్తు ఉత్పత్తవుతుంది. విధానంలో ఉత్పత్తయిన విద్యుత్తును ప్రస్తుతం మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకునేందుకు, ఎల్ఈడీ బల్బులను వెలిగించేందుకు ఉపయోగించినట్లు పరిశోధకులు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ టెక్నాలజీ కోసం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ గంగాధరన్ నేతృత్వంలోని రీసెర్చ్ స్కాలర్ సంగీత వి, ప్రాజెక్ట్ సైంటిస్ట్ శ్రీజిత్ పిఎం, డిపార్ట్మెంట్ రీసెర్చ్ అసోసియేట్ రిను అన్నా కోశితో కూడిన బృందం దీని కోసం పేటెంట్ దాఖలు చేసింది. ఈ ప్రాజెక్టుకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (%ణూ%), భారత ప్రభుత్వం (%+ూ×%) కింద సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్మెంట్ అండ్ డెవలప్మెంట్ (సీడ్) విభాగం ద్వారా నిధులు సమకూరుస్తుంది.

ఓట్ల లెక్కింపు కేంద్రాలపై ఎన్నికల కమిషన్కు ప్రతిపాదనలు సమర్పిస్తాం.

-జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 16:
రానున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలపై జిల్లాలోని ఎస్వీఆర్ కాలేజీ, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్ ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, నెరవాడ గురుకుల పాఠశాల తదితర కళాశాలల జాబితా ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ కు సమర్పించి నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్ల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి శివరామిరెడ్డి, బిజెపి పార్టీ తరఫున చంద్రశేఖర్, వైయస్సార్సీపి తరఫున సూర్యనారాయణ రెడ్డి సిపిఐ(ఎం) పార్టీ తరఫున రమేష్ కుమార్ బీఎస్పీ పార్టీ తరఫున వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం, ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీలు ఓట్ల లెక్కింపు అనుకూలంగా ఉన్నాయన్నారు. జిల్లాలోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, నెరవాడ గురుకుల పాఠశాల తదితర కళాశాలలు అనుకూలంగా లేవని రాజకీయ పార్టీలు... ఆక్షేపిస్తే గతంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాలోని రాయలసీమ యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు నిర్వహిస్తామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ఆర్జిఎం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించాలని అంగీకరించడంతో జిల్లాలో గుర్తించిన సంబంధిత కళాశాలల జాబితాను ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు సమర్పించి తదుపరి చర్యలు గైకొంటామని కలెక్టర్ వివరించారు.

కబ్జాక గురైన మున్సిపల్ స్థలాన్ని కాపాడాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 16:.
నంద్యాల మునిసిపల్ కమిషనర్ ని కలిసి నంద్యాల పట్టణం లో ఎస్బిఐ కాలనీ లోని 2 ఎకరాల 60 సెంట్ల స్థలం సర్వే నెంబర్ 2313/1%జ% కబ్జాకు గురైన మునిసిపల్ స్థలాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేసిన నంద్యాల నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి అనంతరం భూమా మీడియా తో మాట్లాడుతూ.. ఎస్బిఐ కాలనీ లోని 2 ఎకరాల 60 సెంట్ల స్థలం సర్వే నెంబర్ 2313/1%జ% కోట్లు విలువ చేసే మునిసిపల్ స్థలం కబ్జాకు గురైన విషం తెలిసిందే, గతంలో అన్ని పేపర్స్ లో మీడియా లో రావడం జరిగింది. అయినకుడా మునిసిపల్ అధికారులుకుడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు కోర్టుకు ఏలాంటివి సడ్మిట్ చేసారో కూడా ఇంకా బయటికి తెలీదు. తక్షణమే ఈ స్థలం విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని,మునిసిపాలిటీ స్థలం అని తెలిసినా కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ లు ఎలా జరుగుతున్నాయని వీటిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ని కలవడం జరిగిందన్నారు.భూమా తో పాటు నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖాలీల ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాబు వలి,కౌన్సిలర్ నాగార్జున,నంద్యాల మైనారిటీ కార్యదర్శి మస్తాన్ బాబా,రాష్ట్ర ఎస్సీ సెల్ మద్దికెర కైలాష్,గోస్పాడు మండల కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి,పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఆయుబ్ బాషా,రాంపల్లె రామిరెడ్డి,తోట రామయ్య,మంజుల వెంకట స్వామి,శ్రీనివాసులు(బుజ్జి),వారీష్,జయప్రకాష్,మహిళ కార్యదర్శి గుర్రం లక్ష్మీ,షైక్ షబీర్,మాబు ఐ టి డి పి నాగార్జున రెడ్డి,బాబా ఫాక్రుద్దీన్,గుల్లి బాషా,బాల మద్దిలేటి,పీవీ నగర్ మధు,నరసింహుడు,అలీ,చిలకల సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉద్యోగికి ఘన సన్మానం.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 16:
మూగజీవుల రోగ వేదనను తెలుసుకొని వాటి ఆరోగ్యం బాగు చేయడంలో మంచి సేవలు అందించి రైతుల, ప్రజల ఆదరణలు పొందారు.మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వెటర్నరీ వైద్యులు డాక్టర్ కిషోర్ సాధారణ బదిలీలలో భాగంగా ప్యాపిలి మండలానికి బదిలీ అయ్యారు. ఈయన గత ఐదు సంవత్సరాలుగా గాజులపల్లి గ్రామంలో పశు వైద్యులుగా విధులు నిర్వహిస్తూ రైతుల,ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురు రైతులు,ప్రజలు వారి నిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.